RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 187 | జూన్ 20, 2025 | వెల : రూ.3-00



ఆపరేషన్ కగార్‌పై కొండా మురళి కీలక వ్యాఖ్యలు

2లో..





# 'బనకచర్ల'ను రిజెక్ట్ చేయండి

- ఏపీ సర్కారు తీరు ట్రిబ్యునల్, పునర్విభజన యాక్ట్‌కు విరుద్ధం
- కేంద్ర జలశక్తి మంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి ఫిర్యాదు

**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు ప్రీ – ఫీజిబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ –1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం – 2014 లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఫిర్యాదు చేశారు. గురువారం రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. బనకచర్లపై అభ్యంతరాలతో పాటు నీటి వాటాలకు సంబంధించి అనేక అంశాలను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయన్నారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోంది. జీడబ్ల్యూడీటీ–1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలి. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని ఆరోపించారు.

ఏ నిబంధనలు పాటించకుండా వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని తెలిపారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టింది. జీడబ్ల్యూడీటీ–1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసింది. పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోంది. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందన్నారు.

జాతీయ ప్రాజెక్టు పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తే.. పోలవరం–బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చి ఇచ్చంపల్లి–నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధం అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్–2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలన్నారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తాం. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం." అని వివరించారు.

**1500 టీఎంసీలపై వినియోగానికి అనుమతులు ఇవ్వండి**

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి

మిగతా 4వ పేజీలో..



## వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా

- కూసుమంచి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వేద న్యూస్, ఖమ్మం :**

గత మూడు నాలుగు రోజుల నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అవుతూ వస్తున్నాయని, రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా ఇస్తామని మరో రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా నర్సింహుల గూడెం, పూరియా తండా, చింతల తండాలో బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పోచారంలో అంతర్గత సీసీ రోడ్లకు, కూసుమంచిలో అంతర్గత సీసీ రోడ్లకు, బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కూసుమంచి మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని పరిశీలించి వీలైనంత త్వరగా భవన నిర్మాణ పనులను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో గతపాలకుల సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా, 500రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ.10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, సన్న వడ్లకు క్వింటాల్ రూ. 500 రూపాయల బోనస్, గడిచిన ఉగాది నుండి రేషన్ ద్వారా సన్నబియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను

మిగతా 4వ పేజీలో..

## నిరుద్యోగ యువతులకు ఉపాధి అవకాశం


- 35 రోజుల పాటు శిక్షణ, అనంతరం ఎంప్లాయ్‌మెంట్

**వేద న్యూస్, వరంగల్:**

భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్బీఐ) – గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ వారు నిరుద్యోగ యువతులకు ఉపాధి కల్పనకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్ కోర్సుకు సంబంధించి 35 రోజుల పాటు ట్రైనింగ్ ఇవ్వనున్నట్టు సంస్థ డైరెక్టర్ బాసరవి తెలిపారు. ఇందుకు అభ్యర్థులు వరంగల్ రూరల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, జనగాం, ములుగు మహబూబాబాద్ జిల్లాల వారై ఉండాలని స్పష్టం చేశారు. ఆసక్తి గల వారు దీనికి అప్లయ్ చేసుకోవచ్చని వెల్లడించారు.

క్యాండిడేట్స్ వయోపరిమితి 18–45 ఏండ్లు ఉండాలని, తెలుగు లో చదవటం, రాయటం వచ్చి ఉండాలని, చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు అర్హులు కాదని, తెలుపు రేషన్ కార్డ్ కలిగి ఉండాలని పేర్కొన్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు 4 పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలను తీసుకోని భారతీయ స్టేట్ బ్యాంకు – గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ సంస్కృతి విహార్ టీటీడీసీ, హసన్‌పర్తి, వరంగల్ జిల్లా –506 371, అడ్రస్‌లో వచ్చే నెల 7 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమం వచ్చే నెల7 నుంచి ప్రారంభం కానుందని, శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామని, కోర్సుకు సంబంధించిన మెటీరియల్ కూడా ఫ్రీగా ఇస్తామని చెప్పారు. శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యతా పత్రం (సర్టిఫికెట్) ఇవ్వనున్నట్టు వెల్లడించారు. మరిన్ని వివరాలకు, 97040 56522, 9849307873, 6281260878,9949108934 నంబర్లలో సంప్రదించొచ్చని స్పష్టం చేశారు. ఈ కోర్సులో జాయిన్ అయ్యేందుకు మున్సిపల్ నివాస ప్రాంత అభ్యర్థులు అనర్హులని పేర్కొన్నారు.



## శరీరదానం గొప్ప విషయం

- జేవీవీ ప్రతినిధులకు కలెక్టర్ అభినందన

**వేద న్యూస్, వరంగల్:**

సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శరీర దానానికి ముందుకు వచ్చిన హన్మకొండ జిల్లా జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు నాగవెల్లి అశోక్, రామంచ భిక్షపతిలను హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఆర్వో గణేష్ అభినందించారు. హన్మకొండ నివాసులు, జన విజ్ఞాన వేదిక హన్మకొండ జిల్లా నాయకులు నాగవల్లి అశోక్ (అకౌంటెంట్), రామంచ భిక్షపతి (టీచర్), తెలంగాణ ముద్దుబిడ్డ శరీర, నేత్రదాత "కాళోజీ" స్ఫూర్తితో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇరువురు శరీర, అవయవ దానానికి ముందుకు వచ్చారు. ఇందుకు సంబంధించిన అంగీకార పత్రాలను కేఎంసీ వరంగల్ వారికి వారికి సమర్పించగా.. వారు ఇచ్చిన సర్టిఫికెట్, సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరణానంతరం ఉపయోగపడే శరీరం, అవయవాలు మట్టిలో వృథా కాకుండా దానం చేయడానికి ముందుకు వచ్చినందుకు ప్రశంసించారు. హన్మకొండ డీఆర్వో వై.వి.గణేష్ కూడా శరీరదాన నిర్ణయాన్ని కొనియాడారు. సమాజహిత దేహదాన నిర్ణయం ప్రశంసిస్తూ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సలహాదారులు ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, కె.పురుషోత్తం, వరంగల్ ఉమ్మడి జిల్లాలో కో ఆర్డినేటర్ దళపతి, హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.శంకర్రావు, సదానందం, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేణుమాధవ్, కుమారస్వామి, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్, కిట్స్ కాలేజీ రిజిస్ట్రార్ కోమల్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగ అధిపతి డాక్టర్ డి.ప్రభాకరాచారి అభినందనలు తెలిపారు. జెడ్పీహెచ్‌ఎస్ ముల్కనూరు టీచర్( ఎస్ఏ ఇంగ్లిష్) రామంచి భిక్షపతిని ఆ స్కూల్ హెచ్‌ఎం పోలినేని రవిప్రకాష్, ఉపాధ్యాయ బృంద సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రైవేటు స్కూల్ బస్సులను తనిఖీ చేయాలి**

**ఆర్టీవోకి బిసి,ఎస్సీ,ఎస్టి,సంఘాల వినతి**


4లో..

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**యువజన కాంగ్రెస్ నేత గోవిందు శ్వేత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు**

**వేద న్యూస్, హన్మకొండ :**

పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా, కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన గోవిందు శ్వేత ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం ప్రధానం చేసిన దాతలకు ఎమ్మెల్యే సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర దేశం నుంచి నేటి వరకు ఈ దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న ఏకైక కుటుంబమని,రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రేషన్ కార్డులు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి ఎన్నో పథకాలతో నేడు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత, ఏఐసీసీ సభ్యులు డా. పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వేద న్యూస్




# కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

**– అత్తింటి వేధింపులే కారణమని ఆరోపిస్తున్న మృతురాలి తల్లిదండ్రులు – కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**వేద న్యూస్, డెస్క్:**

హైదరాబాద్‌లోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి యువతి ఆత్మహత్య చేసుకుంది. మృతి చెందిన యువతిని సుష్మగా గుర్తించారు. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ అడ్డగుట్టకు చెందిన సుష్మ హైటెక్ సిటీలోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. రోజు మాదిరిగానే బుధవారం డ్యూటీకి వెళ్తున్నట్లు వెళ్లింది. ఆఫీస్ సమయం అయిపోయినా సుష్మం ఇంటికి రాలేదు. దీంతో కంగారుపడ్డ తల్లిదండ్రులు మేనేజర్‌కు కాల్ చేసి అడగ్గా అప్పుడే రాత్రి 10.30 గంటలకే వెళ్లిపోయిందని తెలిపారు. తెల్లావారుజామున 4 గంటల సమయంలో కుమార్తె కనిపించడం లేదంటూ తండ్రి మాదాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఉదయం 7గంటలకు దుర్గం చెరువులో మృతదేహం తేలియాడుతుందని పోలీసులకు సమాచారం అందింది. ఘటనాస్థలికి చేరుకున్నవారు అనుమానం వచ్చి సుష్మ తల్లిదండ్రులకు చూపించగా వారి కుమార్తెనని నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అత్తింటి వేధింపుల కారణంగాణే తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిందని సుష్మ తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. ఆరునెలల క్రితం జనవరి 31న సుష్మకు అమృత్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌తో వివాహమైంది. పెళ్లి సమయంలో 6 తులాల



బంగారం, రూ.5 లక్షలు, ఒక బైక్‌ను కట్నంగా ఇచ్చారు. కొన్ని రోజులు బాగానే ఉన్నా తర్వాత అదనపు కట్నం తెవాలని అత్తింటివారు హింస పెట్టడం మొదలు పెట్టారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. ఆరోగ్యం బాగాలేకపోవడంతో రెండు రోజుల క్రితం తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. డిశ్చార్జ్ తర్వాత తల్లిగారింటికే వచ్చింది. ఆరోగ్యం కాస్త మెరుగయ్యాక ఆఫీస్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి సుష్మ బయలుదేరినట్లు తెలిసింది. అత్త, భర్త అవమానం భరించలేకనే సుష్మ ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సీఐ కృష్ణ మోహన్ తెలిపారు.

# ఏ వైపు నుంచి క్షిపణుల వర్షం కురుస్తుందో



**వేద న్యూస్, న్యూఢిల్లీ :**

రాత్రింబవళ్లు సైరన్ల మోత మోగుతోంది. ఎప్పుడు ఏ వైపు నుంచి క్షిపణుల వర్షం కురుస్తుందోనని భయంగా ఉంది. క్షిపణులు దాడులు చేసే పది నిమిషాల ముందు మా సెల్‌ఫోన్లకు ఎమర్జెన్సీ అలర్ట్ సందేశం వస్తోంది. ఆ తర్వాత వెంటనే సైరన్ మోగుతుంది. అప్పుడే హుటాహుటిన మా బిల్డింగుల కింద ఉన్న బంకర్లకు చేరి తలదాచుకుంటున్నాం. యుద్ధ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు ఇక్కడే ఉండిపోవాల్సిన పరిస్థితి వస్తుందని ఇక్కడి అధికారులు చెబుతున్నారు. భయం, భయంతో కాలం వెల్లదీస్తున్నాం. మేమంతా క్షేమంగానే ఉన్నాం' అంటూ ఇజ్రాయెల్‌లో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులు వెల్లడించారు. ఆరేళ్ల క్రితం ఇజ్రాయెల్‌కు వచ్చినప్పుడు కేర్ టేకర్‌గా నాకు శిక్షణ ఇచ్చారు. ఇక్కడ విదేశీయులకు మంచి గౌరవం ఇస్తారు. ముఖ్యంగా భారతీయులకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఈనెల 30 వరకు ఇజ్రాయెల్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించింది. అప్పటివరకు ఎవరూ ఇంట్లో నుంచి బయటకు రావొద్దని హెచ్చరించింది. ప్రతి రోజూ రాత్రి 7 గంటల నుంచి అర్ధరాత్రి సమయంలో ఇరాన్ దాడులు చేస్తోంది. టెల్ అవీవ్, నార్త్ ఇజ్రాయెల్, జెరూసలెం నగరాలపై దాడి చేస్తోంది. దాడులు జరిగే ముందు ఇజ్రాయెల్ ప్రభుత్వం వెంటనే సైరన్ ఇస్తోంది. ఏ అపాయం కలిగినా 10-15 నిమిషాల్లో పోలీసులు వస్తారు. ఇప్పటివరకు తెలుగు ప్రజలందరూ క్షేమంగా ఉన్నారు" అంటూ ఇజ్రాయెల్‌లో ఉంటున్న జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి వెల్లడించారు.

# తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో వైఫై



**వేద న్యూస్, హైదరాబాద్ :**

ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమంలో ముందుకు వెళ్తున్న తెలంగాణ సర్కార్.. తాజాగా బస్సుల్లో సాంకేతికను పెంచే అంశంపై దృష్టి పెట్టింది. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి వై-ఫై సౌకర్యం అందుబాటులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. బస్సుల్లో ఇంటర్నెట్ సేవలు అందించడంపై ఇటీవల ఢిల్లీకి చెందిన ఓ ప్రైవేటు సంస్థ ఆర్టీసీకి ప్రతిపాదనలు అందజేసింది. ఈ ప్రతిపాదనలపై ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్‌లో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరాలను అందించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా బస్సులు, బస్టాండ్లు, రవాణాశాఖ కార్యాలయాల్లో వై-ఫై సదుపాయాలను అందించాలని ప్రైవేటు సంస్థ ప్రతిపాదించింది. ఇది సాధారణ ఇంటర్నెట్ యాక్సెస్ కాకుండా.. ముందుగా సెలక్ట్ చేసిన సినిమాలు, సాంగ్స్ వంటి కంటెంట్‌ను ప్యాసింజర్స్ తమ మొబైళ్లలో చూసేలా ఏర్పాటు చేస్తామని పేర్కొంది. వై-ఫై ద్వారా అందించే కంటెంట్ మధ్య అడ్వర్టైజ్‌మెంట్స్ కూడా వస్తాయి. ఈ ప్రకటనల ద్వారా ప్రైవేటు సంస్థకు ఆదాయం సమకూరుతుందని.. అందులో భాగస్వామ్యంతో ఆర్టీసీకి కూడా ఆర్థిక ప్రయోజనం ఉంటుందని ఆర్టీసీ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రతిపాదనలపై మరింత స్పష్టత కోసం త్వరలో ఆ సంస్థ, ఆర్టీసీ మధ్య మరో మీటింగ్ జరగనుంది. ఆ సమావేశం అనంతరం ప్రాజెక్ట్ అమలుకు సంబంధించిన పూర్తి కార్యచరణ రూపొందిస్తారు.

# ఆపరేషన్ కగార్‌పై కొండా మురళి కీలక వ్యాఖ్యలు

**– ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయకులను చంపుతోంది**

**వేద న్యూస్, డెస్క్:**



ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయ కులను చంపుతోందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆరోపించారు. ఆపరేషన్ కగార్‌ని నిలిపి వేయాలని కోరారు. ఓ బీసీ ఉద్యమకా రుడిని ఎన్‌కౌంటర్ చేయడం బాధాకరమని అన్నారు. ఆపరేషన్ కగార్‌ని నిలిపి వేయాలని ఆందోళనలు చేస్తామంటే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. గురువారం వరంగల్ జిల్లాలోని పోచమ్మ మైదాన్ జంక్షన్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఉన్నంత వరకు కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీసీ నాయకుడిని అయినందుకే తనపై కక్షగట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో త్వరలోనే కొండా సుస్మిత పటేల్ రంగ ప్రవేశం చేస్తారని తెలిపారు. కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని కొంతమంది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదని స్పష్టం చేశారు. తమ వెంట సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఉన్నారని కొండా మురళి పేర్కొన్నారు.

# విశాఖలో చేపల వేటపై ఆంక్షలు




**– జూన్ 20, 21వ తేదీల్లో.. శుక్రవారం, శనివారం ఆంక్షలు**

**వేద న్యూస్, డెస్క్:**

విశాఖపట్నం సముద్ర తీరంలో చేపల వేటపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం. విశాఖపట్నం వేదికగా ఈ కార్యక్రమం భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం తీరంలో జూన్ 20, 21వ తేదీల్లో అంటే.. శుక్రవారం, శనివారం చేపల వేటపై ఆంక్షలు విధించారు. ఈ రెండు రోజుల్లో ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారని.. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరణ ఇచ్చారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తరలి రానున్నారు. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తరలి రానున్నారు. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది.ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తరలి రానున్నారు. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది.నెలల నిషేధ కాలం శనివారంతో అంటే.. జూన్ 14వ తేదీతో ముగిసింది. దీంతో మత్స్యకారులు చేపల వేటకు బయలుదేరారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల విరామం జూన్ 14వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో చేపల వేట సాగించడానికి మత్స్యకారులు అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు.

# ఏపీ లాసెట్ ఫలితాలు విడుదల



**వేద న్యూస్, అమరావతి :**

ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ లాసెట్-2025, ఏపీ పీజీఎల్‌సెట్-2025 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది లాసెట్ పరీక్షల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ పరీక్షలకు మొత్తం 27,253 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. మరోసారి బాలికలే టాపర్లుగా నిలిచి తమ ప్రతిభను చాటారని మంత్రి ప్రశంసించారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని న్యాయ కళాశాలల్లో మూడేళ్ల, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీతో పాటు పీజీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన ఏపీ లాసెట్-2025 పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విషయం విదితమే. హోమ్ పేజీలో కనిపించే లాసెట్ ఫలితాల లింక్‌పై క్లిక్ చేసి, తమ రిజిస్ట్రేషన్ నంబర్, లాసెట్ హాల్‌టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అడ్మిషన్ల ప్రక్రియలో ఈ ర్యాంక్ కార్డు చాలా కీలకమైనది కాబట్టి దీన్ని భద్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా, ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, 'ఏపీ లాసెట్ ఫలితాలు-2025' పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు. లాసెట్ లాసెట్ హాల్‌టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అడ్మిషన్ల ప్రక్రియలో ఈ ర్యాంక్ కార్డు చాలా కీలకమైనది కాబట్టి దీన్ని భద్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా, ఏపీ ప్రభుత్వంపరీక్షలో సాధించిన ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థులకు కళాశాలల్లో సీట్లను కేటాయిస్తారు.

# థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే

వేద న్యూస్, డెస్క్ : కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది.

# సంపాదకీయం

## సేవా ముసుగులో ఆర్థిక దోపిడీ

విద్య, వైద్యం అందించడంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ప్రభుత్వ -ప్రైవేటు, ప్రభుత్వ- ప్రభుత్వ, ప్రైవేట్ -ప్రైవేట్ విద్య, వైద్య సంస్థల మధ్య నిర్వహణలో, ఏర్పాట్లలో స్పష్టమైన తేడాలు, అసమానతలున్నాయి. నవోదయ విద్యాలయాలు, ఎస్‌సి, ఎస్‌టి గురుకుల విద్యాలయాలు, సైనిక పాఠశాలలు, రైల్వే పాఠశాలలు, సింగరేణి పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్స్, మున్సిపల్ స్కూల్స్, ప్రభుత్వ పబ్లిక్ స్కూల్స్, కస్తూరీబా బాలికల స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సక్సెస్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, క్రైస్తవ మిషనరీ స్కూల్స్, ముస్లిం మైనారిటీ విద్యా సంస్థలు, ప్రైవేట్, కార్పొరేట్ తెలుగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ తదితర ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నిర్మాణంలో, నిర్వహణలో నెలకొన్న అసమానతలకు ప్రత్యక్ష ఉదాహరణలు. నవోదయ పాఠశాలల పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం జిల్లా పరిషత్ పాఠశాలలపై లేదు. నిర్మాణంతోపాటు, నిర్వాహణాపరమైన లోపాలే దీనికి ప్రధాన కారణం.

ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల నిర్మాణం, నిర్వహణలో వ్యత్యాసం తీవ్ర స్థాయిలో ఉంది. విద్య, వైద్య రంగాలలో ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాట. వీళ్ళకు ప్రజాస్వామిక విలువలు, మానవత విలువలు ఏమీ పట్టవు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించరు. విద్య, -వైద్యాన్ని సేవలుగా కాకుండా వ్యాపారంగా నిర్వహించడమే వీరి ప్రధాన లక్ష్యం. విద్య, -వైద్యాన్ని కొనడం, -అమ్మడం ద్వారా కోట్ల రూపాయలు గడించి విద్య, వైద్య వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రాంతాలుగా విస్తరించడమే వీరి ప్రధాన ఆశయం. వీరి దృష్టిలో మనీ సంబంధాలే తప్ప మానవ సంబంధాలు ఉండవు. సేవా ముసుగులో ప్రైవేట్- కార్పొరేట్ శక్తులు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి అంతు లేదు. ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాలను ప్రభావితం చేస్తూ తమ దోపిడీ మార్గాలను విస్తరించుకుంటూ పదిలపరుచుకుంటున్నారు.

ప్రైవేట్ -కార్పొరేట్ విద్య-,గ్రాతీఅజుఫ్వ -జశీతీజూశీతీఫ్వ జుఎబుఫ్ఆశీఅ) వైద్య సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు, వైద్యులకు, ఇతర సిబ్బందికి జీతభత్యాలు ప్రభుత్వ సిబ్బందితో పోల్చుకుంటే చాలా తక్కువ. ప్రైవేట్, కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల యాజమాన్యాలు ప్రజలనుండి ఆర్థిక దోపిడీ, సిబ్బంది నుండి శ్రమదోపిడీ నిరాటంకంగా కొనసాగిస్తూ అక్రమ లాభాలను తిరిగి పెట్టుబడిగా పెడుతూ హైటెక్ ప్రచారంతో బహుళ అంతస్థులతో ప్రజలను మురిపిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల్లో అందరూ అనుకుంటున్నట్లు అంతా బాగుందనేది కూడా ఒక భ్రమ మాత్రమే. ప్రైవేట్-, కార్పొరేట్ యాజమాన్యాలు పిఆర్ఒ (దళారులు)లను నియమించుకొని అన్ని గ్రామాలలో తిప్పుతూ విద్యలో రాణిస్తున్న మెరికల్లాంటి విద్యార్థుల జాబితాను సేకరించి డబ్బు, ఉచిత చదువు, భోజనం, వసతి వంటి ప్రలోభాలకు గురిచేస్తూ తమ విద్యా సంస్థలో చేర్చుకుంటున్నారు. ఆ విద్యార్థులు సాధించిన విజయాలను తమ విద్యా సంస్థ సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు.

తల్లి దండ్రులను, విద్యార్థులను, ప్రజలను భ్రమల్లో ముంచుతున్నారు. అప్పటి వరకు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనేక రకాలుగా శ్రమపడిన ప్రభుత్వ విద్యా సంస్థలను, అక్కడి ఉపాధ్యాయులను అవహేళనకు గురి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మొదటి, ద్వితీయ శ్రేణి విద్యార్థులను ప్రైవేట్ -కార్పొరేట్ యాజమాన్యాలు కొనుగోలు చేయగా, తృతీయ శ్రేణి విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో మిగులుతున్నారు. తృతీయ శ్రేణి విద్యార్థుల ఫలితాలే వాస్తవ ఫలితాలుగా భావించే ప్రజలు ప్రభుత్వ విద్యా సంస్థలపట్ల పెదవి విరుస్తున్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్‌లో కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో విజయాలు సాధించిన విద్యార్థుల పూర్వచదువు వివరాలను సేకరిస్తే వాస్తవాలు తేటతెల్లమవుతాయి. ప్రైవేట్, -కార్పొరేట్ యాజమాన్యాల జిమ్మిక్కులు బట్టబయలవుతాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల శ్రమవిజయాలు కార్పొరేట్ యాజమాన్యాల వశమవుతున్నాయి.

ఈ కారణంచేత నిరంతరం అంకిత భావంతో కష్టపడి పని చేస్తున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి, పట్టుదల కుదేలవుతున్నది. ఈ మొత్తం తతంగంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, -విద్యా సంస్థలు చేయని నేరానికి శిక్ష అనుభవిస్తూ ప్రజలకు దూరమవుతున్న సందర్భం కనపడుతున్నది. విద్య-, వైద్య రంగాలో విచ్చలవిడిగా ప్రైవేట్-, కార్పొరేట్ యాజమాన్యాలు వచ్చి చేరిన తర్వాతే ఈ పరిణామం చోటుచేసుకున్నది. ప్రాథమిక దశ నుండి సాధారణ విద్యార్థులను మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ఉపాధ్యాయుల వంతు కాగా, మెరిట్ విద్యార్థులను ఆశలు ఎర చూపి తమ విద్యాసంస్థల్లో చేర్చుకొని, వారి ద్వారా వచ్చిన విజయాలను తమ విజయాలుగా ప్రచారం చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం ప్రైవేట్, -కార్పొరేట్ యాజమాన్యాల వంతుగా మారింది. ఈ తంతు 1990 దశకం నుండి ప్రారంభమైంది. కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల అధిపతులు ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ పెద్దలుగా మారడం దుష్పరిణామం. చాలా వరకు ప్రైవేట్-, కార్పొరేట్ సంస్థలు సరైన అనుభవం గాని, అర్హతలు గాని లేని వారితో నిర్వహిస్తున్నారు. అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వానికి రికార్డులు నివేదిస్తారు. వాస్తవానికి చాలా ప్రైవేట్ -కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో సరైన మౌళిక వసతులు లేవనేది యదార్థం. ఇదే సందర్భంలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు బాధ్యతలు విస్మరిస్తున్నారనేది వాస్తవం. నవోదయ విద్యాలయాల్లో చేర్పించడానికి పోటీపడుతున్న తల్లిదండ్రులు ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించడానికి ఎందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారనేది ఆలోచించవలసిన విషయం. ఈ రెండు విద్యాసంస్థలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. కాని ఒకే విధంగా నిర్వహించడం లేదు. ఉపాధ్యాయులు తప్ప మిగతా అన్నింటిలో తీవ్రమైన వ్యత్యాసం వుంది. సొసైటీల రూపంలో విద్య, వైద్య రంగాలలోకి ప్రైవేట్-, కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి.

# కెనడా కేంద్రంగా భారత్‌పై ఖలిస్థానీ ఉగ్రవాదుల కుట్రలు!

వేద న్యూస్, డెస్క్:

కెనడా ప్రధాన నిఘా సంస్థ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ సంచలన సమాచారం బయటపెట్టింది. ఖలిస్తానీ తీవ్రవాదులు ప్రధానంగా భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని హింసాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, నిధుల సేకరణకు, ప్రణాళిక వేయడానికి కెనడాను స్థావరంగా ఉపయోగిస్తున్నారని మొదటిసారి అధికారికంగా ధృవీకరించింది. బుధవారం విడుదల చేసిన తన వార్షిక నివేదికలో కెనడా జాతీయ భద్రతకు కొన్ని కీలక ఆందోళనలు, ముప్పులను వివరించింది. ఖలిస్తానీలకు సంబంధించి కెనడా అధికారికంగా "ఉగ్రవాదం" అనే పదాన్ని ఉపయోగించడం ఇదే మొదటిసారి. భారత వ్యతిరేక శక్తులకు కెనడా సురక్షితమైన స్వర్గధామంగా మారిందని %జూ×ూ% ధృవీకరించింది. భారతదేశం చాలా కాలంగా లేవనెత్తుతున్న ఆందోళనలను ఇది ధృవీకరిస్తోంది. కెనడా గడ్డ నుండి పనిచేస్తున్న ఖలిస్తానీ తీవ్రవాదుల గురించి భారతదేశం సంవత్సరాలుగా ఆందోళనలు లేవనెత్తుతోంది, కానీ కెనడా ఈ సమస్యను పెద్దగా పట్టించుకోలేదు.

నివేదిక ఏం చెబుతోంది?

1980ల మధ్యకాలం నుండి, కెనడాలో రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం ముప్పు ప్రధానంగా కెనడాకు చెందిన ఖలిస్తానీ తీవ్రవాదుల ద్వారా వ్యక్తమవుతోందని నివేదిక పేర్కొంది. కెనడాకు చెందిన ఖలిస్తానీ తీవ్రవాదులు భారతదేశంలోని పంజాబ్‌లోనే ఖలిస్తాన్ అనే స్వతంత్ర దేశాన్ని సృష్టించడానికి హింసాత్మక మార్గాలను ఉపయోగించాలని, మద్దతు ఇస్తూ ప్రణాళికలు రచిస్తున్నారని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా, కెనడా నుండి ఉద్భవిస్తున్న ఖలిస్తానీ తీవ్రవాదం భారత విదేశీ జోక్య కార్యకలాపాలను నడిపిస్తూనే ఉంది అని నివేదిక హెచ్చరించింది. ఈ తాజా వార్షిక నివేదికతో కెనడాలో విదేశీ జోక్యం, ఉగ్రవాద కార్యకలాపాల గురించి ఆందోళనలను రేకెత్తించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇటీవలె భేటీ అయిన విషయం తెలిసిందే. జీ7 సదస్సులో భాగంగా కెనడాకు వెళ్లిన ప్రధాని మోదీ.. కెనడా నూతన ప్రధాని కార్నీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఇరు దేశాల దౌత్యసంబంధాలపై చర్చించారు. ఒకరి రాజధానులకు ఒకరు హైకమిషనర్లను పునరుద్ధరించాలని నిర్ణయించారు. 2023లో కెనడాలో జరిగిన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని కెనడా మాజీ ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరిగి, దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా మోదీ కెనడా పర్యటనతో ఇరు దేశాల మధ్య మళ్లీ స్నేహం కుదిరింది. అయితే.. ప్రధాని మోదీ పర్యటన తర్వాత ఈ నివేదిక కావడం ఆసక్తికరంగా మారింది.




# ఓటర్ కార్డు ఇక 15 రోజుల్లోనే

- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ఓటర్ ఐడీ కార్డుల జారీపై కేంద్ర ఎన్నికల సంఘం కొత్త రూల్స్
- కొత్త, అప్‌డేట్ చేసిన ఓటర్ కార్డులు 15 రోజుల్లోనే
- కార్డు స్టేటస్ ఎప్పటికప్పుడు ఓటర్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం

వేద న్యూస్, డెస్క్:



ఓటర్ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై దరఖాస్తు చేసుకున్న వారికి కేవలం 15 రోజుల్లోనే ఓటర్ ఐడీ కార్డులను అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొత్త కార్డు లేదా మార్పులు చేర్పులు చేసిన కార్డు పొందడానికి నెల రోజులకు పైగా సమయం పడుతుండగా, ఈ నూతన విధానంతో ఆ జాప్యం తగ్గనుంది. ఈ కొత్త విధానం ప్రకారం, కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకున్న వారికి, అలాగే తమ ఓటర్ కార్డులోని వివరాలలో మార్పులు కోరిన వారికి ఇది వర్తిస్తుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. కార్డు తయారీ నుంచి ఓటరు చేతికి అందే వరకు ప్రతి దశను ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) స్థాయి నుంచి పోస్టల్ శాఖ ద్వారా పంపిణీ చేసేంత వరకు రియల్-టైమ్ ట్రాకింగ్ చేయనున్నట్లు పోల్ అథారిటీ తెలిపింది. అంతేకాకుండా, కార్డు ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ ద్వారా ఓటర్లకు తెలియజేయనున్నారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో ఈ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అలాగే, వచ్చే ఏడాది తమిళనాడుతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఓటర్లకు సత్వర సేవలు అందించేందుకు ఎన్నికల సంఘం ఈ దిశగా కసరత్తు చేపట్టింది.

# 39 రోజుల్లో 234 కాల్స్

- హనీమూన్ మర్డర్ కేసులో 'సంజయ్ వర్మ' మిస్టరీ తేల్చిన పోలీసులు
- రాజా రఘువంశీ హత్య కేసులో సోనమ్ కాల్ డేటాలో కీలక విషయాలు
- రాజ్ కుశ్వాహ నంబర్ ను "సంజయ్ వర్మ" పేరుతో సేవ్ చేసుకున్న సోనమ్
- హత్యకు ప్లాన్ వేసింది ప్రియుడు రాజ్ కుష్వాహేనని పోలీసుల వెల్లడి

వేద న్యూస్, డెస్క్:



మేఘాలయ హనీమూన్ హత్య కేసులో రోజుకో కొత్త విషయం వెలుగుచూస్తోంది. సోనమ్ రఘువంశీ కాల్ డేటాలో "సంజయ్ వర్మ" అనే వ్యక్తితో అత్యధికంగా మాట్లాడినట్లు తేలగా, ఆ వ్యక్తి ఎవరనేది మిస్టరీగా మారింది. తాజాగా పోలీసులు ఈ మిస్టరీని ఛేదించారు. సంజయ్ వర్మ మరెవరో కాదు సోనమ్ ప్రియుడు రాజ్ కుశ్వాహేనని నిర్ధారించారు. ఇంట్లో వాళ్లకు అనుమానం రాకుండా ఉండేందుకే రాజ్ కుశ్వాహ మొబైల్ నంబర్‌ను "సంజయ్ వర్మ" పేరుతో సోనమ్ సేవ్ చేసుకుందని పోలీసులు తెలిపారు. రాజా రఘువంశీతో వివాహానికి ముందు, ఆ తర్వాత కూడా సోనమ్, సంజయ్ వర్మ అలియాస్ రాజ్ కుశ్వాహలు ఫోన్ లో మాట్లాడుకున్నారని, 39 రోజుల వ్యవధిలో 234 సార్లు ఫోన్ చేసుకున్నట్లు తేలింది. ప్రస్తుతం సంజయ్ వర్మ మొబైల్ స్విచ్ఛాఫ్ ఉంది. ఈ హత్యకు రాజ్ కుశ్వాహనే పథకం రచించాడని పోలీసులు స్పష్టం చేశారు. కాగా, "సంజయ్ వర్మ" గురించి తనకు తెలియదని సోనమ్ సోదరుడు గోవింద్ తెలిపారు. "ఈ కేసులో సంజయ్ పేరు కూడా వస్తోందని ఇవాళే తెలిసింది" అని ఆయన అన్నారు. రాజా హత్యకు సోనమ్ ముగ్గురు కిరాయి హంతకులను నియమించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇండోర్‌కు చెందిన రాజా, సోనమ్‌లకు మే 11న వివాహం జరిగింది. సోనమ్, తన కుటుంబ ఫర్నిచర్ యూనిట్ అకౌంటెంట్ రాజ్‌తో అప్పటికే సంబంధం కొనసాగిస్తోందని పోలీసులు తెలిపారు. పెళ్లి తర్వాత హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఈ జంట, మే 23న నాంగ్రియాట్ గ్రామంలోని హోంస్టే నుంచి బయటకు వెళ్లిన తర్వాత అదృశ్యమయ్యారు. జూన్ 2న రాజా మృతదేహం లభించింది. సోనమ్ జూన్ 8న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ప్రత్యక్షమై నందగంజ్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయింది. అంతకుముందే కిరాయి హంతకులు ఆకాశ్ రాజ్‌పుత్, విశాల్ సింగ్ చౌహాన్, ఆనంద్ కుర్మీలను పోలీసులు అరెస్టు చేశారు. జూన్ 11న సోనమ్ తన భర్తను హత్య చేసినట్లు అంగీకరించింది.

## బ్రిటన్‌లో భారతీయ

# సంస్థల హవా..



వేద న్యూస్, డెస్క్:

భారత్, బ్రిటన్ మధ్య ఆర్థిక భాగస్వామ్యం మరింత బలపడుతోందని చెప్పడానికి నిదర్శనంగా, బ్రిటన్‌లో పనిచేస్తున్న భారతీయ యాజమాన్యంలోని కంపెనీల సంఖ్య గణనీయంగా పెరిగింది. గురువారం విడుదలైన ఒక నివేదిక ప్రకారం 2024లో 971గా ఉన్న ఈ సంస్థల సంఖ్య, 2025 నాటికి 23 శాతానికి పైగా వృద్ధితో 1,197కు చేరింది. 2017లో గ్రాంట్ థోర్న్టన్ సంస్థ కచ్చితమైన సంఖ్యలను ట్రాక్ చేయడం ప్రారంభించినప్పటి నుంచి ఇదే అత్యధిక పెరుగుదల కావడం విశేషం. ఈ భారతీయ కంపెనీలు యూకేలో సంపాదించిన మొత్తం ఆదాయం కూడా 2024లోని 68.09 బిలియన్ పౌండ్ల నుంచి 72.14 బిలియన్ పౌండ్లకు పెరిగింది. ఈ వ్యాపార సంస్థలు యూకే వ్యాప్తంగా 1,26,720 మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. గత ఏడాది కాలంలోనే 8,000కు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాయి. "ఈ కంపెనీలలో మహిళా డైరెక్టర్ల నిష్పత్తి కూడా 2024లో 21 శాతం ఉండగా, అది 24 శాతానికి పెరిగింది. ఈ ఏడాది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీల జాబితాలో 74 సంస్థలు 10 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఆదాయ వృద్ధిని నమోదు చేశాయి" అని నివేదిక ప్రస్తావించింది. గ్రాంట్ థోర్న్టన్ భాగస్వామి, సౌత్ ఏషియా బిజినెస్ గ్రూప్ హెడ్ అనుజ్ చండే మాట్లాడుతూ... "ఈ ఏడాది 'ఇండియా మీట్స్ బ్రిటన్ ట్రాకర్' నివేదికలోని అంశాలు ఈ రెండు గొప్ప దేశాల మధ్య ఉన్న లోతైన, చారిత్రక సంబంధానికి నిదర్శనం. భారతీయ కంపెనీలు వృద్ధి చెందడానికి యూకేను ఒక కీలక పెట్టుబడి కేంద్రంగా భారత్ చూస్తోందని స్పష్టమవుతోంది" అని తెలిపారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సహకారంతో రూపొందిన ఈ నివేదిక, ఇండియా గ్లోబల్ ఫోరం (ఐజీఎఫ్) చేరికతో మరింత బలోపేతమైంది. ఐజీఎఫ్ తన దీర్ఘకాల అనుభవం, నైపుణ్యం, భారత్-యూకే కారిడార్‌లో ఉన్న పలుకుబడితో ఈ నివేదికకు మరింత విలువ చేకూర్చింది. లండన్‌లోని క్వీన్ ఎలిజబెత్-సెంటర్‌లో ఐజీఎఫ్ లండన్ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమంలో భాగంగా జరిగిన ప్రత్యేక ప్రారంభ సెషన్‌లో యూకే వాణిజ్య, వ్యాపార శాఖ మంత్రి జోనాథన్ రేనాల్డ్స్, కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఈ నివేదికను అధికారికంగా విడుదల చేశారు. "విప్రో ఐటీ సర్వీసెస్ యూకే సొసైటాస్ 448 శాతం ఆదాయ వృద్ధితో వృద్ధి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. కొత్తగా ప్రవేశించిన కార్పొరేట్ ఐటీ మేనేజ్‌మెంట్ సంస్థ జోహో కార్పొరేషన్ లిమిటెడ్ 197 శాతం వృద్ధితో తర్వాతి స్థానంలో ఉంది" అని నివేదిక పేర్కొంది. కంపెనీల ప్రధాన కార్యాలయాల పరంగా చూస్తే, లండన్ మొదటి చాయిస్‌గా కొనసాగుతోంది. మొత్తం కంపెనీలలో 47 శాతం లండన్‌లోనే ఉన్నాయి. ఆ తర్వాత సౌత్ ఆఫ్ ఇంగ్లాండ్ (24.3 శాతం) ఉంది. రంగాల వారీగా చూస్తే, టెక్నాలజీ, మీడియా, టెలికమ్యూనికేషన్స్ (టీఎంటీ) రంగం 31 శాతం ట్రాకర్ కంపెనీలతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అలాగే ఫార్మాస్యూటికల్స్, రసాయనాల రంగం 22 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. లండన్ గ్లోబల్ ఫైనాన్స్ హబ్‌లో భారతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వ్యూహాత్మక విస్తరణ కారణంగా ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగం కూడా ట్రాకర్ కంపెనీలలో 9.5 శాతానికి పెరిగింది. ఇటీవలి సంవత్సరాలలో ఇదే అత్యధిక వృద్ధిని నమోదు చేసిందని నివేదిక పేర్కొంది.



## కల్వర్టు పూడ్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**వేద న్యూస్, వరంగల్:**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం జూజునూరు గ్రామంలో డ్రైనేజీ నీరు వెళ్లే కల్వర్టును అక్రమంగా మట్టి పోసి మూసివేయడంతో.. వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. మర్రిపల్లి గూడెం నుంచి జూజునూరుకు వెళ్లే ఆర్ అండ్ బీ దారిలో డ్రైనేజీ కాలువ నీరు వెళ్లడం కోసం కల్వర్టును ఏర్పాటు చేశారు. కాగా, ఆ కల్వర్టును ఓ వ్యక్తి అక్రమంగా ఆక్రమించి మట్టి పోయడంతో నీరు వెళ్లలేని పరిస్థితి నెలకొందని జనం ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమంగా కల్వర్టును పూడ్చి వేసిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## ప్రైవేటు స్కూల్ బస్సులను తనిఖీ చేయాలి

### ఆర్టీవోకి బిసి,ఎస్సీ,ఎస్టి,సంఘాల వినతి

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోనీ ప్రైవేటు పాఠశాలలో బస్సులకు ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని మిర్యాలగూడ ఆర్టీవోకి బిసి, ఎస్సీ,ఎస్టి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడలో కొన్ని స్కూల్ బస్సులు ఫిట్నెస్ కి అనుకూలంగా లేవని,అలాగే కాలం చెల్లిపోయిన బస్సులను వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు, అలాంటి బస్సులను తక్షణమే సీజ్ చేయాలని వారు అన్నారు. స్కూల్ బస్ ఫీజ్ పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ ఫిట్నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నారని వారు అన్నారు.అలాగే బస్సులు నడిపే డ్రైవర్లకు 60 సంవత్సరాలు పైబడిన వారిని డ్రైవర్లుగా కొనసాగించొద్దని తెలిపారు. అలాగే మద్యం తాగి బస్సులు నడిపే వారిపై అలాగే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ నాయకులు తాళ్లపల్లి సురేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పరంగి సురేష్,లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లానాయకులు రవినాయక్,బీసీ విద్యార్థిసంఘం జిల్లాఅధ్యక్షులు గాదగోనిమహేష్ గౌడ్,లక్ష్మణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

## 'బనకచర్ల'ను రిజెక్ట్ చేయండి

**మొదటి పేజీ తరువాయి**



కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని, ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని అన్నారు. "ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. పాలమూరు – రంగారెడ్డి, సమ్మక్క– సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలి. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలి." అని కోరారు. తెలంగాణ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సమావేశం అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి చెప్పారని, త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని మంత్రి వివరించారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరాకు రైతు భరోసా

**మొదటి పేజీ తరువాయి**

అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు పెట్టుబడి క్రింద 10 వేల రూపాయలు అందిస్తే, ఇందిరమ్మ ప్రభుత్వం రూ.12 వేలను రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన భారీ అప్పులను చెల్లిస్తూ పేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, అర్హులందరికీ దశల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, కాశీబుగ్గ :**





వరంగల్ నగరంలోని 14 వ డివిజన్ ఎనుమాముల ముసలమ్మ కుంట పేస్ వన్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం రోజున సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎర్రబెల్లి స్వర్ణ విచ్చేసి కేక్ కట్ చేసి అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజా నాయకులు అని అన్నారు. ఆయన నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం సమనత్వం ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్, ఎస్టీ సెల్ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులి చేరి రాధాకృష్ణ, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం శంకర్, ఏనుమాముల గ్రామ పార్టీ అధ్యక్షులు సౌరం చిన్ని సుందరయ్య, నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవేల శ్రీను, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకామ్రాచారి, దస్రు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు ఖల్నాయక్, సౌరం ప్రభాకర్, సౌరం మాణిక్యం, సౌరం జయకర్, సంగారబోఎన రాజు, సంగార బోయిన రాజేష్ కన్నా, ఇందిరమ్మ కాలనీ డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి బండ్ల సురేందర్, తోట శీను, పల్లకొండ చందు, ముక్తార్ మహేష్, మహిళలు మొద్దసాని మాధవి, గోగులోతు మంగ, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భావినాయకుడు రాహుల్‌గాంధీ

**వేద న్యూస్, జమ్మికుంట:** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ లోక్‌సభ ఎల్‌వోపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చిన వదిలేసి.. ఈ దేశ ఆర్థిక ప్రతిష్ట కోసం మన్మోహన్ సింగ్ ను ప్రధానమంత్రిగా చేసి ఆర్థిక వ్యవస్థను చక్కపెట్టే కార్యక్రమం చేశారని చెప్పారు. జోడోయాత్ర తో దేశం మొత్తం పాదయాత్ర చేసి ఇప్పుడున్న నిరుపేద కుటుంబాల కోసం ఎలాంటి సంస్కరణలు తీసుకురావాలని తెలుసుకొని.. ఈ దేశంలో పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఆ ప్రాంతంలో తన ఆలోచన విధానాలతోని ఆ రాష్ట్రాల్లో ముందుకెళుతున్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్య , పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సిలర్స్ దేశిని సదానందం, శ్రీహరి పిట్టల రమేష, సీనియర్ దొడ్డె సదానందం, పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాహుల్‌గాంధీ బర్త్ డే

**వేద న్యూస్, ఇల్లందకుంట:** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలోని సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో.. రాహుల్‌గాంధీ బర్త్ డే సందర్భంగా ప్రత్యేకమైన పూజలు, అర్చనలు, అభిషేకం గురువారం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రానున్న కాలంలో రాహుల్‌ను దేశ ప్రధానిగా చూడబోతున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తన భారత్ జోడో యాత్ర ద్వారా యువనేత తెలుసుకున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామారావు, సంపత్, సారంగపాణి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.

**వేద న్యూస్, కోరుట్ల ప్రతినిధి :** రాహుల్ గాంధీ భారత ప్రధాని అయితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకీర్ సిద్ధికి అన్నారు. గురువారం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా పట్టణంలో సోనియా గాంధీ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాకీర్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. దేశంలో కుల గణన కోసం కృషి చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడబోతున్నామని.పేద బడుగు బలహీన వర్గాలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సోనియాగాంధీ సమాఖ్య అధ్యక్షురాలు పిట్ల లావణ్య, ఉపాధ్యక్షురాలు స్వప్న, ఇరగదిండ్ల లక్ష్మి, నర్సమ్మ, హసీనా, రెహానా, గంగు, ఎల్లన్న, వాణి శ్రీ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,రేపటి దేశ భవిష్యత్తు యువ నాయకులు రాహుల్ గాంధీ 55వ జన్మదిన సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో,గర్ల్స్ హై స్కూల్ మరియు బకల్ వాడ పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీశంకర్ నాయక్ విచ్చేసి విద్యార్థులకు బుక్స్ అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేసెంట్స్ కి బ్రెడ్ మరియు ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా మన దేశ భవిష్యతయిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా నోట్ బుక్స్ బహుమతిగా అందించడం జరిగిందని అన్నారు.అలాగే మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరి తరుపున వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**వేద న్యూస్, వరంగల్:**

రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలంలో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరంకు రూ.12 వేల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు రూ.6 వేల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు 1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 19 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది.

# ఘనంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు పుట్టినరోజు వేడుకలు

- **కరీమాబాద్‌లో కేక్ కటింగ్, మహా అన్నదానం**

**వేద న్యూస్, కరీమాబాద్ :**





బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పుట్టిన రోజు వేడుకలు కరీమాబాద్ సుభాష్ విగ్రహం వద్ద బీజేపీ జిల్లా నాయకులు పూదరి అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో

ప్రదీప్ రావు అభిమానులు, బీజేపీ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారు. మొదటగా ఎర్రబెల్లి వినీత్ రావు తో కలిసి పూదరి అజయ్ గౌడ్ భారీ కేకు కట్ చేసి ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమారు 500 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదనంతరం స్కూల్ చిన్నారులకు వందమందికి పైగా నోట్ బుక్స్, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా పూదరి అజయ్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు ప్రజలు ఎర్రబెల్లి ప్రదీప్ రావు నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అని అన్నారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రదీప్ రావు అఖండ విజయాన్ని సాధించి తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో మంద శీను,రాజశేఖర్, కార్తీక్ గౌడ్, మహేష్, రాజు, చిన్న, నాగరాజు, దయాళ్, సతీష్ బాబు, కోమల్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073